# కథా-కమామీషు

నండూరి పార్థసారథి

## పరిచయం:-

రాంబాబూ! ఇలారా! అలానిలబడు. ఏదీ కాస్త చిరునవ్వు పెట్టు. నిన్ను మా పాఠకులకి పరిచయం చెయ్యాలి. అబ్బే! ఏం లేదండీ. మా రాంబాబుని కాస్త మీకు పరిచయం చేదామని. ఎందుకంటే మా రాంబాబు ఆంధ్ర ప్రజానీకానికి తప్పకుండా పరిచయం కాదగినవాడు. ఇతన్ని గురించి వర్ణించి చెప్పవలసింగే కాని ఒక్క మాటలో చెప్పాలంటే అలవికాదు. అచ్చగా ఏబారివర్ పార్వతీశంలాగానో. 'పక్కింటిఅమ్మాయి' లో సుబ్బారాయుడిలాగానో వుంటే యింత పెద్దగా కథ రాయవలసిన అవసరం వుండేది కాదు. ఒక్క మాటలో వాళ్ళలాగా వుంటాడు' అని వూరుకుందును. మీరూ, "ఓహో అలాగా" అని చప్పున అతని చిత్రాన్ని వూహించుకునేవారు. ఈమధ్య యిద్దరుముగ్గురు రాంబాబుల ఛాయలు పత్రికల్లో కనిపించాయిగానీ కనీసం అలాగైనా వుంటే నేనీకథ రాసేవాణ్ణికాదు. వాళ్ళందరికీ అతీతుడు ఇతను. పోనీ పేరైనా మారుద్దామనుకున్నాను. పాపం అతని తల్లిదండ్రులు వీనాడు పెట్టుకున్నారో ఆముచ్చటైన పేరు. ఆపేరుతప్ప మరోపేరు అతకదు అతనికి. తీరా యితనికథంతా చెప్పిన తరువాత "ఓస్ యింతేనా. యీ లక్షణాలు చాలమందిలో చూశాం"అంటారు మీరు. కేవ నేదీ అదే. ఈ లక్షణాలు చాలా మందిలో చూడగలం. కానీ ఒక్కడిలో చూడగలగటమే గొప్ప. ఇతను రాంబాబు. ఇతను చేసేవన్నీ రాంబాబుపనులు. అన్ని పనులలోనూ 'రాంబాబుతనం' వుటిపడుతూ వుంటుంది. అతని వసువులన్నింటిమీదా రాంబాబుముద్ర గట్టిగా కనిపిస్తుంది. లోకంలో ప్రతివ్యక్తిలోనూ 'రాంబాబుతనం' అంతో యింతో వుంటుంది. అయితే మూర్తీభవించిన 'రాంబాబుతనం' మా రాంబాబు. అతని మిత్రబృందం, అతని కాలక్షేపాలు, అతను చుట్టూ కల్పించుకున్న వాతావరణం అంతా 'రాంబాబుతనం' గుబాళిస్తూ వుంటుంది. సరే! రాంబాబు, జీవితంలో ఎంత హాస్యప్రసహ అయితేనేం, యీనాటికి నాకథకు నాయకుడై కూర్చున్నాడు. సరే యీసోదిఅంతా దేనికి యిక అసలు రాంబాబుని గురించి చెప్తా వినండి.

నాయకుణ్ణి కథలో ఎలా ప్రవేశపెట్టాలో తెలీటంలేదు. అందులో రాంబాబు లాంటి నాయకుడి సమగ్రస్వరూపం చిత్రించ పూనుకోవడం సాహసమే. శిల్పి తన శిల్పాన్ని పోత పోసేముందు, ఎత్తు, లావు, అన్ని కొలతలూ కొలుచుకుని అసిపంజరాన్ని నిర్మించుకుని, అప్పుడు పోత పోస్తాడు లోహాన్ని. అలాగే నేనూ



ముందు మా నాయకుడి కరచరణాద్యవయవ విన్యాసాన్ని వర్ణించి, తర్వాత కథలోకి వస్తా.

పొడుగు:—అయిదడుగుల ఏడంగుళాలు.

ఛాతీ :—34 అంగుళాలు.

బరువు :—130 పౌనులు.

అర్హత :—బి. ఏ సీనియర్ చదువుతున్నాడు.

వయస్సు :—ఇరవై ఒకటి (మొన్ననే వచ్చాయి.)

ఇతర విషయాలు :—రెపరెపలాడేజుట్టు (చిన్నపిలకలు కూడా తరచు లేస్తూ వుంటాయి) లోతుకళ్ళు, ఓమాదిరి కళగలిగిన ముఖమే. నడక అచ్చంగా 'పల్లెటూరి పిల్ల'లో నల్లరామ్మూర్తి నడక.

ఇతన్ని గురించి పూర్తిగా తెలుసుకోవాలంటే, స్థాలీపులాకన్యాయంగా, ఇతని జీవితంలోని ఒక్క రోజుని తీసుకుని, ఆనాటి దినచర్యనంతా పరిశీలిస్తే చాలు.

## దినచర్య:—

రాంబాబు ఇంగ్లీషు, తెలుగు పుస్తకాలు చాలా చదువుతూ వుంటాడు. ఏ రచయిత చెప్పింది ఒప్పుకోడు. ఒప్పుకొని అలా నడచుకొంటే తన వ్యక్తిత్వానికి భంగమట. ఏ రచయితనీ ధిక్కరించడు. అందరినీ కలిపి సమష్టిగా వొప్పుకుంటాడు. తను చదివే యింగ్లీషు, తెలుగు గ్రంథాలు, హిస్టరీలు, సైన్సులు, వేదాంత గ్రంథాలూ, నవలలు, కథలు. చివరికి డిటెక్టివ్స్, అన్నిటిని ఏకంగా కలిపి గుండకొట్టి ముద్దచేసి మింగి జీర్ణం చేసుకుంటాడు. పరస్పర విరుద్ధమైన భావాలూ, సూత్రాలు అనేకం వుంటాయి అతను గుండకొట్టే పుస్తకాల్లో. అవన్నీ లెఖ్ఖలేకుండా జీర్ణం చేసుకుంటాడు. పుస్తకాలు చదవటం మంచిదంటారు గనుక చదవాలి. అందుకే చదువుతాడు.

చలికాలం. తెల్లవారుజామున 4 గంటల సమయం. 'ప్రకృతి చికిత్స' గ్రంథం తల క్రింద పెట్టుకుని, డాబాపైన ఆరుబైట చాపమీద దుప్పటిలేకుండా పడుకున్నాడు పక్కా బ్రహ్మచారి. పక్కనే నిద్రపోతున్న గడియారం ఒక్కసారిగా తుళ్ళిపడి లేచి గోలచేయటం ప్రారంభించేసరికి, ఒళ్ళు మండి అలవాటుప్రకారం దానినోరు



పొద్దున్నే ఆసనాలు వేయుట

నొక్కబోయింది రాంబాబు చెయ్యి. కాని అది దొర్లిపడి యింకా గోలచేస్తుంటే సరికి యిహ లేవక తప్పలేదు రాంబాబుకి. బద్ధకంగా ఒళ్ళు విరుచుకుని లేచేసరికి తలక్రింద ప్రకృతి చికిత్సగ్రంథం ప్రత్యక్షమయింది. 'ఎంత అపచారం జరిగింది' అని మనస్సులో లెంపలేసుకుని లేచి వేపపుల్లతో ప్రారంభోత్సవం చేశాడు ప్రకృతి వ్యాయామ చికిత్సకి.

దంతధావనానంతరం లంగోటీ బిగించి ఆసనాలకి వుపక్రమించాడు. 'పద్మాసనం ప్రథమాసనం' అని మనస్సులో గొణుక్కుని సైటు వేసి పుస్తకం తెరిచి ముందు పెట్టుకుని కాసేపు కుసీపట్టాడు. తర్వాత మయూరాసనం వేయబోయి బోర్లపక్కలుగా పడ్డాడు. గడం కొట్టుకుపోయింది. చక్రాసనం అని మొదలెట్టి వెల్లికి లాపడి నడుం విరక్కొట్టుకున్నాడు. 'ఈ రోజు కింతమాత్రం చాలేద్దూ! మొదటిరోజునే అన్నీ కుదరాలంటే ఎలా' అనుకుని పుస్తకం మూసేసి స్నానానికి లేచాడు. మంచు కురుస్తుంటే చలిలో గజగజ వణుకుతూ తలనిండా చన్నీటిస్నానం చేశాడు.

హమ్మయ్య స్నానం అయిపోయింది. అప్పుడప్పుడే సూర్యుడుదయిస్తున్నాడు, మంచుపొగ కరిగిపోతోంది. 'సూర్యోదయాన్ని చూసి ఆనందించనివాడి బ్రతుకు దేనికి' అని ఎక్కడో చదివినటు జ్ఞాపకం. కాబట్టి తన 'టైమ్‌టేబిల్' ప్రకారం తనిప్పుడు సూర్యోదయాన్ని చూసి ఆనందించాలి. అరుబైట కుర్చీ వేసుకుని కూర్చుని ఆనందించటానికి వుపక్రమించాడు. 'ఆనందించటం అంటే ఏం చెయ్యాలి?' అనుకోగానే చటుక్కున జ్ఞాపకి వచ్చింది "ఓహో ఎంత మనోజ్ఞముగానున్నది ప్రశాంత ప్రభాతం' అని గాయత్రీ మంత్రంలాగు తను పుస్తకంలోంచి బట్టీపట్టిన ప్రాతఃకాలవర్ణన అప్పచెప్పుకున్నాడు. 'అ ఏమంత అందంగావుందిలెదూ ప్రకృతి' అని మనస్సు ఏదో ప్రబోధించబోతే చటుక్కున దానినోరుమూసి 'ఛట్ ఎంతబాగా లేకపోతే యింతమంది యింతకవిత్వం రాస్తారు! ఎంత అపచారం, బాగా లేదనుకోవటం' అని బుద్ధి చెప్పాడు. 'టైంటేబిల్' ప్రకారం టైమ్ అయిపోయింది. 'హమ్మయ్య! ఆనందించేశాను. అయిపోయింది.' టైమ్‌టేబిల్‌లో టిక్కు పెట్టేసుకున్నాడు.

తిరువాత ఐటమ్-టిఫిన్ తీసుకోవాలి- "అరే అప్పుడే మరిచిపోయానేమిటి! ఈ రోజునుంచీ అపక్వాహారం మొదలుపెట్టాలి కదూ!" అనుకుని ఒక అర్ధశేరు పచ్చిపాలు గడగడా తాగేశాడు. కాలేజీకి వెళ్ళటానికి యింకా గంటనర టైముంది. ఈలోగా పాఠాలు చదువుకోవాలి. ఎకనమిక్సు, పొలిటిక్స్, మొదలయినవి మొత్తం పది సబ్జక్టులున్నాయి. గంటన్నరని పదిపెట్టి భాగిస్తే 9 నిమిషాలు వస్తుంది. పుస్తకాలు అన్నీ దగ్గర పెట్టుకొన్నాడు. ఒక్కొక్క సబ్జక్టు




చదువుట నభినయించుట

తొమ్మిదేసి నిమిషాలచొప్పున చదవటం ప్రారంభించాడు. గడియారం చూసుకుంటూ ఖచ్చితంగా సెకనులతోసహా 9 నిమిషాలు కాగానే, ఫుల్‌సాప్ రాకుండా వాక్యం మధ్యలోవున్నా, యింకా మొదిత్తే ఒక పదంలో కొన్ని అక్షరాలు చదివి కొన్ని మిగిలిపోయినాసరే, 'టక్'మని పుస్తకం మూసేసి యింకో సబ్జక్టు తీస్తాడు.

చదువు అయింతర్వాత కాలేజీకి బయల్దేరాడు కాలినడకన. వాహనాలు ఎక్కడం అతని స్వభావానికి విరుద్ధం. నడుస్తుంటే రెండుపాదాలు ఒక దానికొకటి రాసుకుంటూ వుంటాయి. అలా రాసుకున్నచోట బూటు అరిగిపోయి తెలగావుంటుంది రంధ్రంపోయి. ఇటువంటివన్నీ చెబితే రాంబాబు, "అబ్బబ్బ! మీకెప్పుడూ నా పనేవుంటాయి కళ్ళు. నేనేంచేసినా వింతే మీకు. చిన్నపిల్లలు తోలుబొమ్మల్ని చూసినట్లు అట్లా ఎగాదిగా చూస్తారేం నన్ను!" అని విసుక్కుంటాడు. చూసీనకొద్దీ యిటువంటివి చాలా కనిపిస్తాయి గానీ, మైక్రోస్కోప్‌తో చూసినట్లు, అంత నిశితంగా ప్రతిదాన్నీ పట్టించుకోకూడదు మనం. తర్వాత మధ్యాహ్న భోజనం, రెండు పెద్ద పెద్ద దోసకాయులూ, ఒక కొబ్బరికాయా, కాసిని అరటిపళ్ళు. అతని మిత్రబృందంలో ఒక 'పక్కా అపక్వాహారిస్టు' వున్నాడు. అతను ఇతనికి గురువు ఈ విషయంలో. మధ్యాహ్నంపూట అప్పుడప్పుడూ తీరిక సమయాల్లో విజ్ఞాన సముపార్జనారం కాలక్షేపానికి నవలల్లాంటివి చదువుతూ వుంటాడు. కళ్ళు మూసుకుని పుస్తకం సగంలో ఏదో పేజీ తీస్తాడు. ఒక పదంలో సగంలో ప్రారంభమైనా సరే, పేజీ వెనక్కి తిప్పకుండా అక్కణ్నుంచే చదవటం ప్రారంభిస్తాడు. పుస్తకం వెనకనుంచి కొన్ని పేజీలు ముందునుంచి కొన్ని పేజీలు, విడివిడిగా కొన్నీ, మొత్తానికి ఎల్లాగయితే నేం అన్ని పేజీలు చదివేస్తాడు. 'అమ్మయ్య! ఒక పుస్తకం చదివేశాను' అని టిక్కు పెట్టేసుకుంటాడు. "మనకి విజ్ఞానం ప్రధానంగాని కథ ఏదయితే నేం! ఎక్కడనుంచి మొదలుపెడితే నేం అంతా చదివాంగదా" అంటాడు. రాత్రిళ్ళు వెన్నెల వృథాపోనీకూడదని రెండు మూడు మైళ్లు నడుస్తాడు. పరధ్యానంలో కనీసం రెండు మూడురోజుల కొకసారైనా రోడ్డుపక్కన మునిసిపాలిటీవారి గోతులలో పడుతూవుంటాడు. 'ఛీ నాన్సెన్స్' అని దులిపేసుకుంటాడు.

చివరికి యిహ పడుకోబోయే ముందు డైరీ రాస్తాడు. అతని డైరీని అచ్చువేయిస్తే బావుంటుందనిపిస్తుంది. 'పెల్రగమ్స్'



వెన్నెలను అనుభవించుట

భావంలా వుంటుందది. స్థలాభావంవల్ల మచ్చుకు కొన్నిమాత్రం రాస్తున్నాను.

## అతని డైరీ

జనవరి 1:

1. అంగన నమ్మరాదు...

(భాస్కర శతకం)

2. అబలల జూచి...

(భర్తృహరి శృంగారశతకం)

# ★ కధా-కమామీషు ★

8. ఒక తెను జగములు వడకును.

(ఈ మూడు పద్యాలు రాసుకున్నాడు. వాటి క్రింద ఒక అరడజను ఇంగ్లీషు కొటేషను రాసుకున్నాడు. ఆడవాళ్ళను గురించినవి).

జనవరి 16: "రాముడు ఆరాధ్యదైవము. ఆరోగ్యవంతుడు. ఆజానుబాహుడు. విశాల వక్షస్కుడు. నిరంతరసంతోషి. ధైర్యం కావాలి. నాకింకా ధైర్యంలేదు బాగా".

ఫిబ్రవరి 8: "నిజంగా కష్టం సుఖం అనేవి ఏమిటి? అని సందేహం. మంచివల్ల అంతరసుఖం, బాహిరకష్టం. చెడువల్ల అంతరదుఃఖము, బాహిరసుఖం. ఆలోచనా శక్తి జనితములైన సైన్సుకాని వేదాంతము గాని నమ్మదగినవి. పుస్తకము లేని రాజునింట పుట్టుటకంటె, పుస్తకముగల పేదయింట జన్మించుటకు నేనిచ్ఛగింతును. సంస్కారం అనేది ఆలోచనల రకరకాల పరివర్తన.

ఫిబ్రవరి 27: "ఒక సెకండు, ఒక వ్యక్తి, ఒక భావం, వీటి సముదాయము సమస్త చరిత్రకు మూలకారణం. దబాయింపులకు లొంగవద్దు. భయపడి ఏ పనీ చెయ్యకు. మైసూర్ కేఫ్‌లో స్పెషల్‌గా చేసిన, పులిహోరతో, స్వీటుతోనూ సుష్టుగా భోంచేశాను. ఈ రోజులు హాయిగానే వున్నట్లున్నాయి. డబ్బుంటేసరి, ఏ పనీ చెయ్య నక్కరలేదు".

మార్చి 12: "నా జీవితంలో నేను నిర్మించుకున్న ఆశాసౌధాలను చేరకపోతే ప్రస్తుత జీవితం నిస్సారంగానే వుంటుంది. దేశమాత పాదాలముందు ఒక మహావ్యక్తిగా రాంబాబు ప్రాణాలు వదలాలి. మిలటరీలో చేరి చనిపోవాలని వుంది. కొన్ని విషయాలు తలుచుకున్నప్పుడు, అసమర్థపు అడంగి ఏడుపు వస్తుంది. మేఘావృతంగా వుంది ఆకాశం. గాలి వీస్తోంది. వాన రావచ్చు. రాత్రి 9 గం."

మార్చి 29: "చాందా—కలపకు ప్రసిద్ధి. మధుర—పుణ్యస్థలం.

దేవునికి సాధ్యంకాని పనేదీ లేదు. దేవుడంటే శక్తి. అఖండశక్తి. ఇంతకూ సారాంశమేమిటంటే, దేవుడు మనిషిలో వున్నాడు కనుక అతనికి సాధ్యంకానిదేదీ లేదు. ఆదర్శంవేపు యింకా పురోగమించటం లేదు నేను."

ఏప్రిల్ 2: హాస్యం అనేది మానవ జీవితానికి ప్రధానమైనది. అందులో తక్కువ ఎక్కువ రకాలున్నాయి. నిశిత హాస్యధోరణి బాగా ప్రాక్టీస్ చెయ్యాలి. 'పెండ్లి అయింతరువాతా కాక ముందా? ఎప్పుడు ఎక్కువ సుఖం!' అనే శీర్షిక క్రింద సంతకాలు సేకరించాలనుకున్నాను. 40 ఏళ్ళు దాటింతర్వాత పెండ్లి చేసుకోవాలని వామురిం—

## అలవాట్లు-పొరపాట్లు

రాంబాబులో జీర్ణించుకుపోయిన కొన్ని అలవాట్లను చూస్తే నవ్వొస్తుంది, జాలి వేస్తుంది. ఇంటికిరాగానే బట్టలు విప్పి జాగ్రత్తగా మడతపెటి, పెట్టెలో పెట్టేస్తాడు. వాటినే అస్తారపదంగా మళ్ళీ తీసి యిస్త్రీ వాటిలాగానే వాడుకుంటాడు చూసేవాళ్లందరికీ ఆశ్చర్యంగా వుంటుంది పెట్లోంచి తీస్తున్న యిస్త్రీబట్టలు అలా మాసివుంటాయేమని. ఎంత మాసినా వాటిని అలాగే పెట్లో పెడతాడు. అలాగే తీసి చాకలాడికి వేస్తాడు. పాంటుకి వెనకబాగా మాసిపోయింతరువాత గానీ 'టక్' చెయ్యడు. నడుస్తుంటే చేతులు పాంటుకి రాసుకుని నల్లబడతాయి. లేకపోతే ఒక్కొక్కడు యిస్త్రీ బట్టలు వేసుకుని పడుకుంటాడు వాటితోనే అలాగే లేచి కాలేజీకి వెళ్తాడు. విసుకు పుట్టిందంటే తెల్లగా శుభ్రంగావున్న బటలని కూడా చాకలికి వేస్తాడు. ఒకొక్కప్పుడు 'టక్' చేసుకుని బూటు వేసుకుని నిద్రపోతాడు రాత్రిళ్ళు చాకలి బట్టలు చింపుకొస్తే నానా చివాట్లూ వేస్తాడు. వాడికి యితని సంగతి బాగా తెలుసు. "లేదండీ అయ్యగోరూ మీ దగ్గరే చిరిగాయండీ" అంటాడు. "ఓహో



ధోబీహాబీ: బట్టలు చింపుట

అలాగా! చెప్పవేం మరి యింతసేపట్నుంచీ" అని అవి వాడికిచ్చేస్తాడు. "చింపానుగావును. ఎప్పుడో ఏ మేకుకో పట్టుకొని చిరిగివుంటాయి." అనుకుంటాడు మనస్సులో. ఇలా చాకళ్ళు ఎన్నిసార్లు మోసం చేశారో అతన్ని ఇహ చిరిగినవాటిని కుట్టించటానికి దర్జీదగ్గరకు వెడితేవాడు వేడాకో పోయేదానికి రూపాయితీసుకుంటాడు. ఇతన్ని చూసి మనస్సులో నవ్వుకొని "అమెరికన్ ఫోల్డుబనాతేసాబ్" అంటాడు. "ఓహో! అల్లాగా సరేలే" అని రూపాయిచ్చేస్తాడు. "ఇంకొనయం నిన్న యింకోడు రూపాయిన్నర అడిగాడు. ఫరవాలా మనకేలాభం!" అంటాడు. ఎప్పుడూ చవకబారు సిల్కువి కొంటాడుగాని, కాటన్‌దుస్తులు మాత్రం అసలు కొనడు. అవి తెలకే చిరిగిపోతాయి. "అవును మరి సిల్కువి తొందరగా చిరగవూ" అంటాడు. అందుకని చిన్నపిల్లలని బజారుకి తీసుకెళ్ళి కొనిపెట్టినట్లు, యితనికి అన్నీ మేము కొని పెట్టాలి.

ఇంగ్లీష్, హిందీ, తెలుగు గ్రంథాలు రకరకాలుకలగలుపుగా ముద్దచేసి మింగేవాడవటంవల్ల అతను మాట్లాడే భాషకూడా అట్లాగే వుంటుంది. మూడు భాషలూ కలిసిన ఒక వింత భాష మాట్లాడుతూ వుంటాడు పొరపాటున. ఒకసారి క్లాసులో లెక్చరర్‌తో మాట్లాడుతూ "ఐహావ్ దేఖెన్‌సార్" అన్నాడు. లెక్చరర్‌తోపాటు క్లాసంతా గొల్లుమంది. ఎందుకు నవ్వుతున్నారో అర్థం కాలేదు రాంబాబుకి. వాళ్ళకింకా సందేహంగా వుందేమోనని యింకా గటిగా, "నిజం సార్, విత్ మై ఓన్ ఐసండీ" అన్నాడు. ఒకొక్కప్పుడు "ఐయామ్ గోతాహు!" అంటాడు.

అతనికి యింకా కొన్ని విపరీతమైన అలవాట్లున్నాయి. వేసవి కాలంలో రాత్రిళ్లు, బనీను, చొక్కా, పైన స్వెట్టరూ, దాని పైన వాళ్ళ ముత్తాతగారి కోటూ (యిస్త్రీ చెయిస్తే కాలేజీకికూడా వేసుకుని వెళ్ళచ్చుట) తొడుక్కుని, పైజామా వేసుకుని దానిపైన దుప్పటి కప్పుకుంటాడు. చలి కాలంలో గజగజలాడించే చలిలో ఆరుబైట దుప్పటిలేకుండా పడుకుంటాడు.

రాంబాబు సైకిలు తొక్కే దృశ్యం చూసి తీరాల్సిందేకాని వర్ణించనలవికాదు. ఎప్పుడు చూసినా "ఇహ అయిపోయింది, పడిపోతున్నాడు" అనే అనిపిస్తుంది. హాండిల్ ఒణుకుతూ వుంటుంది. ఈ సిటీలో లేనిపోంది ఏ బస్సుకింద పడతాడోనని అతనికంటె మా కెక్కువ భయంగా వుంటుంది. పైకి మహాదర్జాగా మాట్లాడతాడు. "రాంబాబూ జాగ్రత్త. పడతావ్, అలా తొక్కుతావేం" అంటే, "పడాలనేగదా" అంటాడు. అతనికి అనుమానమే పడతానని.



"పడుట-పడకుండుట"ల మధ్య

# ★ కథా - కమామీషు ★

అందుకని "ఈ రోజు ఎవరికైనా డావ్ కొట్టాలోయ్" అంటాడు ముందుగానే. ఎక్కడయినా పడితే దులుపుకొంటూ లేచి "అమ్మయ్య! పడ్డాను. అయిపోయింది. చూశావా ఎంత తమాషాగా పడ్డానో" అంటాడు.

పూర్వజన్మ సుకృతంవల్ల అతని పాటవినే భాగ్యం నాలాంటి బహుకొద్ది మందికి మాత్రమే లభించింది. 15 ఏళ్ళ క్రిందటి సినిమాల్లో పాటలు, యిప్పటి సినిమా రాగాలు పెట్టి ఒక విధమైన వింత ధోరణిలో పాడుతాడు.

అదేరాగమో, అసలు సంగీతమవునో కాదో, అది పాటో వచనమో కూడా తెలీకుండా పాడతాడు. అయితే చాలా రహస్యంగా మాత్రమే పాడుకుంటాడు. బుద్ది పుడితే రెండు సినిమాలు చూస్తాడు. లేకపోతే నెలకి ఒక్కటికూడా చూడడు. మంచి పిక్చరని ఎంత చెప్పినా వెళ్ళడు. యితని స్నేహ భాగ్యం కలిగినందుకు మేమెంతో అదృష్టవంతులము.

## అసలు కథ

నేను తన కథ రాస్తానని చెప్పేసరికి రాంబాబుకి ఎక్కడలేని ఉక్రోషం వచ్చింది. తన ప్రవర్తన పూర్తిగా మార్చెయ్యాలని నిశ్చయించుకున్నాడు. అందుకని యీ మధ్య చాలా దర్జాగా మాట్లాడటం నేర్చుకుంటున్నాడు. ప్రతిదాన్నీ నిర్లక్ష్యంగా లెక్కలేనట్లు చూడటం, దర్జాగా నడవటం, తెలుగు మానేసి అందరితో నూ యింగ్లీషులో మాట్లాడటం ప్రారంభించాడు: మాటకు ముందు "టకటకా" అనటం నేర్చుకున్నాడు: అమాంతం 'వలపుల మిటారి' అనే కామిడి, 'భయంకర అగ్నిపిశాచం' అనే ట్రాజిడీ రాసేసి పెట్టె అడుగున దాచేశాడు. ఈ కాలంలో [illegible]లివాడూ ఎవతో ఒక అమ్మాయిని 'లవ్' చేసేస్తుంటే తనేనా అంత తక్కువతింది! ప్రతిస్రాడికీ కనీసం ఒక్క ప్రేయసైనా లేకపోవడం సొసైటీలో గ్రేట్ ఇన్‌సల్టు యీనాడు. కాబట్టి తనిప్పుడు అర్జెంటుగా టకటకా ప్రేమించెయ్యాలి ఎవర్నన్నా అనుకున్నాడు. ఎవర్ని ప్రేమించడం అన్నది పెద్ద సమస్యఅయి కూర్చుంది. రెండుమూడు రోజులవరకూ ఏ అమ్మాయి దొరకలేదు. అవునుమరి! తనలాంటివాడికి తగిన ప్రేయసి దొరకటం మాటలామరి. "ఆ....అయినా ఏమిటి యింత ఆలోచన. ఎవర్నో ఒకర్ని చూసి ముందు లవ్ చేసేయక ఏమిటీ తటపటాయింపు. ముందు ప్రస్తుతానికి ఎవర్నో ఒకర్ని చేసేస్తే తర్వాత తీరుబడిగా మంచిచెడ్డా చూసుకోవచ్చుగా" అనుకునేలోగా చటుక్కున ఐడియా మెరిసింది మెరుపులా. "ఏడిసినట్టేవుంది. నామతి మండిపోనూ! ఉయ్యాల్లో పిల్లని పెట్టుకుని ఊరంతా వెతికిందట నాలాంటి ఒక యిల్లాలు. శుభ్రంగా యింటాయన కూతుర్ని పెట్టుకుని ఏమిటీ ఆలోచనలు తనకి. ఇంకా ఒక్క క్షణంకూడా లేటు చెయ్యకుండా లవ్ చెయ్యటం మొదలెట్టాలి. అయిందేదో అయిపోయింది. 'ఆలస్యం అమృతం విషం' అన్నారు. ఎవరూ చెయ్యకముందు పెందరాలే తనే ముందు ప్రేమించేస్తే తీరిపోతుంది బెడద" అనుకున్నాడు. సగం తేలిక పడింది హృదయం.



"స్టెప్ నంబర్ టూ :" చిన్నపిల్లలను మచ్చిక చేసుకొనుట

ఇక ప్రారంభోత్సవం చేయటమే తరువాయి. వెంటనే ఒక కొబ్బరికాయ తీసుకొచ్చి "స్టెప్ నంబర్ వన్" అంటూ నేలకేసి కొట్టి నీళ్ళుగడగడ తాగేశాడు. ముక్కలు కొట్టిబోలెడు (అంటే వాళ్ళు తినగా వాళ్ళక్కయ్యకూడా పెట్టడానికి సరిపోయేన్ని) ఆ అమ్మాయి చిన్న చిన్న తమ్ముళ్ళకి చెల్లెళ్ళకి పెట్టేశాడు. దేవుడికి దణ్ణం పెట్టుకున్నాడు. ఒకగంటయేసరికి ఒక పిల్లయితని దగ్గిరకొచ్చి "మీదగ్గర పెన్సిలుందా?" అనడిగింది. "రైటో ప్రారంభించిన వేళా విశేషమేమిటో గాని టకటకా ఝుంఝూమారుతంలా సాగిపోతోందే లవ్. వాళ్ళక్కయ్యే పంపివుంటుంది" "ఉబ్బితబ్బిబ్బై రబ్బరుకూడా కావాలా?" అని బ్లేడ్‌తో పెన్సిల్ ముక్కు చెక్కి రబ్బరుతో సహా యిచ్చిపంపేశాడు.

"స్టెప్ నంబర్ టూ" అని నెమ్మదిగా చిన్నపిల్లలని మంచి చేసుకున్నాడు వాళ్ళకి బిస్కట్లూ వేరుశెనక్కాయలు, బేసులూ, రబ్బరుముక్కలు యివ్వడం మొదలు పెట్టాడు, పొద్దునపూటా సాయంత్రం పూటా బయటికి వెళ్ళేటప్పుడు పిల్లలకి 'టాటా' చెప్పి వెళ్ళేవాడు. వాళ్ళకోసం సిగరెట్టు పెట్టెల్లోని తగరాలు పోగుచేయటం మొదలెట్టాడు వీధుల్లో. అచ్చాలాడుకోనేందుకు పాత సిగరెట్టు డొక్కులిచ్చేవాడు. సినిమా పేపర్లు తెచ్చేవాడు. అబ్బే ఎంత చేసినా "రాంబాబు ఎంతో మంచివాడు మాకు బోల్డన్ని తమాషాలు యిస్తాడు." అని వాళ్ళక్కయ్యతో చెప్పటంలేదు పిల్లలు. తను ఎన్ని స్టెప్‌లు ఎక్కినా ఆమె మాత్రం ఒక స్టెప్ అయినా దిగటంలేదు తనసింహాసనం మీంచి. తనుపిల్లలకి చదువుకునేందుకిచ్చే నవలల్లో ఎంత వెతికినా ఒక్క కాగితమ్ముక్కైనా వుండంలేదు. తనెంతచూసినా లెక్కలేనట్లు దర్జాగావెళ్ళి పోతుందిగాని ఒక్కసారైనా తనవైపు తలతిప్పందే?

ప్రకృతి వ్యాయామం మరింత జోరుగా సాగిస్తున్నాడు. టొమాటోలాంటి పళ్ళు విపరీతంగా తింటున్నాడు. ఏరోజు కారోజు ఛాతీ ఎంత పెరిగింది కొలుచుకునేందుకు ఒక టేప్ కొనితెచ్చి మా కెవ్వరికీ కనపడకుండా రహస్యంగా తన పెట్టె అడుగున దాచాడు. యిలా రోజులు గడచిపోతుండంగా ఒక దుర్ముహూర్తాన యింటాయన మేడపైన రాంబాబు గదికి వచ్చాడు. లంగోటి బిగించి సర్వాంగాసనం వేస్తున్న రాంబాబు అదిరిపడిలేచి బట్ట లేసుకున్నాడు. "ఇదుగో అబ్బాయ్! మీరు సెలవలకి యింటికివెళ్ళేటప్పుడు కాస్త మీగది తాళంచెవి యిచ్చి వెళ్ళండీ. వచ్చేనెల్లో పిల్ల పెళ్ళొకటి తల పెట్టాము. ఆ! సరేగాని మీ నాన్నగారి అడ్రసు చెప్పు! శుభలేఖ పంపించాలి" అన్నాడు చల్లగా. ఎదురుగ్గా ఆయన లేకుండా నేనొక్కణ్ణే వుంటే స్మృతితప్పి నిలువునా పడిపోయేవాడే, నేను పట్టుకునే వాణ్ణి.

అనుకున్న ప్రకారము పై నెలలో సలక్షణంగా జరిగిపోయింది హీరోయిన్ పెళ్ళి విలన్‌తో. పైగా పెళ్లి తన కళ్ళారా చూడాలి సొచ్చింది. వద్దంటే వింటేనా నాన్నగారు. బలవంతాన లాక్కెళ్లారు పెళ్లికి. పిల్లలంతా అతన్ని చుట్టుముట్టి, "రాంబాబూ మాకు తగరాలివ్వవ్" అని అడుగుతూంటే ఒక్కొక్కళ్ళీ నీ పూచిపుచ్చుకుని కొట్టా లనిపించింది రాంబాబుకి. అవును మరి అనిపించదూ. లేకపోతే మరీ విధి అంత అన్యాయం చెయ్యటమా. రాంబాబు కృంగి కృశించిపోతున్నాడు బెంగతో. అసలు వాళ్లికిచ్చినవన్నీ లాక్కుందా మనుకున్నాడు. పోనీలే. ఇంకో ఆఅమ్మాయి మంచిది కాబట్టి తను ప్రేమించక పోయినా, ఇన్నాళ్ళూ తనని ప్రేమించ నిచ్చింది.

## ఉపసంహారం

"తీరా చెసి యిదా నువుచేసేది? నిక్షేపం లాంటి రాంబాబు కథని యింత అన్యాయంగా, ఘోరంగా నట్టేట్లో ముంచి ట్రాజిడీ చేస్తావా పాపాత్ముడా" అని నన్ను

(51 వ పేజీ చూడండి)

# మొగలురాకుమారి గుల్ బదన్ బేగం

గుల్బదన్ బేగమ్, మొగలు సామ్రాజ్య సంస్థాపకుడైన బేబరు కూతురు. బేబరు అనంతరము ఢిల్లీ సింహాసనమెక్కిన హుమయూన్ చక్రవర్తికి ఆమె అనుంగుమారుటి సోదరి.

గుల్బదన్ కవయిత్రి, రచయిత్రి. ఆమె సమకాలిక చరిత్రాంశములను, 'హుమయూన్ నామా' అనే గ్రంథములో క్రోడీకరించింది. ఆమె 1523 లో కాబూల్ లో పుట్టింది. అప్పట్లో బేబరు హిందూదేశాన్ని జయించే కార్యకలాపంలో మునిగి యున్నాడు. గుల్బదన్ తల్లి పేరు దిల్దార్ బేగమ్ దిల్దార్, చుగ్ తాయ్ తెగకు చెందినది. ఆమె బేబరు రెండో భార్య. అతని మొదటి భార్య పేరు మహామ్ బేగం. హుమయూన్ ఆమె పుత్రుడు. ఈమెయే గుల్బదన్‌ను పెంచి పెద్దదానిని చేసింది.

ఇబ్రహీం లోడీని, రాణా సంగ్రామును ఓడించి హిందూదేశాన్ని లోగొని బేబరు కాబూల్ లోని తన కుటుంబానికి కబురు పంపి, ఆగ్రాకు రప్పించుకొన్నాడు. 1529 జూన్ 27 వ తేదీని బేబరు కుటుంబం ఆగ్రా చేరింది. అప్పటికి గుల్బదన్ 6 ఏళ్ల బాలిక.

ఆ పసితనంలోనే అందరినీ ముగ్ధులను చేస్తున్న ఆమె చురుకుతనం, తెలివితేటలు చూచి, తండ్రి చాల సంతోషించాడు. ఆమెకు విద్యాబుద్ధులు నేర్పే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించవలసినదని, బేబరు మహాం బేగమ్‌కు చెప్పేడు. బేబరు మరణానంతరం గుల్బదన్ హుమయూన్ రక్షణలో ఉంది. హుమయూన్‌కు ఆమె అంటే మంచి అభిమానం. ఆమె శక్తి సామర్థ్యముల పట్ల గాఢమైన నమ్మకం ఉంది. గుల్బదన్‌కు పదిహేడో ఏట వివాహమైంది. వరుని పేరు ఖిజా రీ ఖ్వాజా. అనంతరం అతడు లాహోరు గవర్నరుగ నియమితుడైనాడు.

హుమయూన్ రాజ్య పరిపాలనా కాలంలో ఆమె రాజకీయాల్లో ప్రబలంగా పాల్గొంది. షేర్ షహానూర్, హుమయూనుపై తిరుగబడినపుడు ఆమె హుమయూన్‌కు సలహాలనిస్తూ, సోదరులు హుమయూన్‌కు ఎదురు తిరగకుండా చేసింది. ఆ నాటి హుమయూన్ కష్టనిష్ఠురాలన్నీ ఆమె గ్రంథస్థం చేసింది. హుమయూన్ భార్య హమిదా. వారి దాంపత్యం అత్యంత ప్రేమపూరితం. అయితే ఆదిలో హమిదా హుమయూన్‌ను వివాహమాడుటకు నిరాకరించిందనీ అనంతరం అతనిని పెళ్లాడుటకు అంగీకరించినదని, తుదకు ఆ వివాహం, అత్యంత సుఖాస్పదమైనదనీ గుల్బదన్ వ్రాసింది.

అక్బరు పాలనములో కూడ గుల్బదన్ విశేషగౌరవాన్ని పొందింది. మేనల్లుడైన అక్బరు కోరికమీదనే ఆమె హుమయూన్ నామా రచనకు పూనుకొంది. ఆ గ్రంథం హుమయూన్ రాజ్యకాలపు చరిత్రనే కాక అక్బరు రాజ్యపాలనను గూడ చెపుతూంది. ఆనాటి సాంఘిక, వైజ్ఞానిక రాజకీయ జీవితాన్ని ఆ గ్రంథంలో ఆమె చెన్నగా వివరించింది.

బి. సుగుణబాల
(పెద్దాపురం)

'హుమయూన్ నామా' పారశీక భాషలో సులభసుందర శైలిలో వ్రాయబడినది. ఆ గ్రంథం గుల్బదన్ పాండిత్యానికి చక్కని నిదర్శనము. గుల్బదన్ చారిత్రక గ్రంథకర్త కాకుండా కవయిత్రికూడాను. ఆమె లెక్కలేనన్ని పద్యాలు రచించింది.

ఆమె చిన్నతనంలో తలిదండ్రులనే కాకుండా చిన్నారి తమ్మునికూడ కోల్పోయింది. ఈ విషాద మరణాలు ఆమె మనస్సును ప్రబలంగా మార్చివేసినవి. గుల్బదన్ తన అంత్యకాలాన్ని తపస్సుతో ప్రార్థనతో వెళ్లబోసింది. 1557 లో ఆమె మక్కా యాత్ర వెళ్లింది. మూడేళ్ళ అనంతరం ఆమె తిరిగి వచ్చింది. ఆమె పెక్కు దానధర్మాలు చేసింది. అనాథబాలికల కెందరికో వివాహాలు చేసింది.

ఆమె 1603 లో చనిపోయింది. ముసారత్ జహాన్ బేగం, గుల్బదన్ రచించిన 'హుమయూన్ నామా' ప్రాశస్త్యాన్ని గురించి ఇట్లు వ్రాస్తూంది: "ఆనాటి రాజకీయ జీవితమే కాకుండా ఆమె యీ గ్రంథములో మొగలుచక్రవర్తుల ఆంతరంగిక జీవితాలు వారి పెళ్లిళ్లు, వారి ఉత్సవాలు వారి యితర కార్యకలాపాలు వివరించింది. ఆ నాటి అంతఃపుర స్త్రీలు విద్యావతులు, మహనీయులు, గుర్రపుస్వారి, వేట మున్నగు సైనిక విద్యలలో ఆరితేరి యుండిరని తెలిపింది. ఆనాటి చరిత్ర తెలుసుకోడానికి యీ గ్రంథం ఎంతో సహకారి."

గుల్బదన్, పండితురాలు, రాజ్యాంగవేత్త, కవయిత్రి చారిత్రక రచయిత్రి; తరువాతి మొగలాయి రాకుమార్తెలకు - జహానారా, జేబున్నిసా, మున్నగువారలకు గుల్బదన్ ఆదర్శప్రాయురాలైనది. ★

## ★ కథా – కమామీషు ★

(12-వ పేజీ తరువాయి)

తిట్టకండి తొందరపడి. చివరిదాకా వినండి. నేనంత బుద్ధి తక్కువవాణ్ని కాదు. రాంబాబు చరిత్ర విషాదాంతంగా పర్యవసించటం అతని వ్యక్తిత్వానికే భంగకరం. చరిత్రకే ఇన్‌సల్టు. అసలు సంగతి చెప్తాను వినండి. ఈ విధంగా రాంబాబు దుఃఖాక్రాంతచిత్తుడై యుండ ఒకనాడు అతని ఆత్మ ప్రబోధించింది. "ఈ కలియుగంలో, అందులోను ఈ 20-వ శతాబ్దంలో ఒకళ్లకోసం ఇంతగా బాధపడటమా. ఈమె కాకపోతే యీమె తల దన్నేది ఇంకొకతె. ఆమె కాకపోతే మరొకతె. ప్రేమించటానికి తనవంటి పవిత్రహృదయం వుండాలిగాని ఆడపిల్లలకి తక్కువా? కావలసినంతమంది. అసలు ఆ మాటకొస్తే తనని ప్రేమించలేక పోవటం వాళ్ల ఖర్మగాని తన ఖర్మగాదు. తనవంటి పవిత్ర ప్రేమ వాళ్ళకి వెయ్యి జన్మలెత్తినా దొరుకుతుందీ. పోనీలెద్దూ అయిందేదో అయిపోయింది. దానికోసం అనవసరంగా బెంగెట్టుకోక, సలక్షణమైన పిల్ల నింకో దాన్ని చూసుకో" అని. ఈ దివ్య ప్రబోధంతో రాంబాబు జ్ఞాననేత్రం తెరుచుకుంది.

ఎవర్ని లవ్ చేయాలి. మళ్ళీ ప్రారంభమైంది సమస్య. అసలు వ్యవహారమే మొదటికొచ్చిందాయెను. "స్టెప్ నంబర్ వన్ ఎలా ప్రారంభించాలి." అనుకున్నాడు. పూర్వస్మృతి కలిగి పునారుమన్నాడు. కష్టపడి చదివిరాసిన పరీక్ష ఫెయిలయితే, పాఠాలు మళ్ళీ మొదటినుంచీ చదవాల్సివస్తే కుర్రాడికి ఎంతవిసుగు, నిరుత్సాహం కలుగుతుందో అలా వుంది రాంబాబుపని. "మొత్తానికి ఆ ప్రేమభంగం పెద్దదెబ్బే సుమా!" అనుకున్నాడు. వైకుంఠపాళీలో అదేదో పెద్ద పాము నోట్లో పడినట్టయింది తనపని. చివరికి మంచి ఐడియా తట్టింది. ఈసారి ఐడియాకి మాత్రం తిరుగు వుండదు గ్యారంటీగా. తన పవిత్రమైన ప్రేమని అనవసరంగా వాళ్లనీ, వీళ్లనీ ఎవరో పరాయి ఆడపిల్లలమీద పారబోయదలచుకోలేదు యీ సారి తను. శుభ్రంగా నిక్షేపంలా వుంటుంది మేనమామ కూతురు. ఈమధ్యే వాళ్ళమామ యీ వూరు ట్రాన్స్‌ఫర్ అయి వచ్చాడు. కావలసినంత కట్నంకూడా యిస్తాడు. ఇంకేంలోటు. అందుకని తన ప్రేమని సరాసరి ఆమెమీదే ఒలికిస్తే మంచిది. మర్నాటినుంచి "స్టెప్ నంబర్ వన్" అని మొదలెట్టాడు. రోజు రోజుకీ కార్యం సానుకూలమవుతోంది. రాంబాబు నెగ్గాడు. తన ప్రేమని పొందేందుకు యీ పిల్లకున్న అర్హత మిగతావాళ్ళకెక్కడిది — ఇంతవరకూ జరిగింది కథ. ఇంకా పెళ్ళి కాలేదు.

భరతవాక్యం :—

రాంబాబూ! శీఘ్రమే కల్యాణప్రాప్తిరస్తు. ★